క్లుప్తంగా

నేడు రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ వర్ధంతి

తిరుపతి కల్చరల్: తాళ్లపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలను రాగి రేకుల నుంచి పరిష్కరించి గ్రంథస్థం చేసి, వందలాది కృతులను స్వరపరచిన సంగీత, సాహిత్య విద్వాంసుడు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ 45వ వర్ధంతిని సోమవారం నిర్వహించనున్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, హిందూ ధార్మిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు మహిళా వర్సిటీ మార్గంలోని రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు. అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ అధ్యక్షతన అన్నమాచార్య కళా మందిరంలో వర్ధంతి సభ చేపట్టనున్నారు. అనంతకృష్ణ శర్మ మనవరాలు, జాతీయ సంస్కృత వర్సిటీ ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య రాళ్లపల్లి దీప్తి ప్రత్యేక అతిథిగా విచ్చేస్తారు. రాళ్లపల్లి సాహిత్యంపై టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు డాక్టర్ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్, ఎస్‌సీ శ్రీదేవి ప్రసంగించనున్నారు.

దోబీఖానా స్థలాన్ని పరిరక్షించండి



మాట్లాడుతున్న రజక సంక్షేమ అభివృద్ధి సంఘం లీగల్ అడ్వైజర్ కె.సుబ్రమణ్యం

తిరుపతి కల్చరల్: వేదాంతపురం గ్రామ లెక్క దాఖలలోని సర్వేనెంబర్ 214లో రజకుల దోబీ ఖానా కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించాలని రజక సంక్షేమ అభివృద్ధి సంఘం లీగల్ అడ్వైజర్ కె.సుబ్రమణ్యం, సంఘం అధ్యక్షుడు శివయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. దోబీఖానా నిర్మాణం కోసం అప్పటి రూరల్ తహశీల్దార్ సురేంద్రబాబు ఈ స్థలాన్ని బీసీ వెల్ఫేర్ కార్యాలయానికి అప్పగించిందని తెలిపారు. ఈ మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ దోబీఖానా నిర్మాణం కోసం లక్ష రూపాయలు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం కొందరు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. ప్రశ్నించిన తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రజక సంక్షేమ అభివృద్ధి సంఘం నేతలు చంద్రశేఖర్, కె.రమణమ్మ, మురళి పాల్గొన్నారు.

రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తిరుపతి అర్బన్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సీడాప్–డీఆర్‌డీఏ ద్వారా అమలు చేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియు–జికేవై) పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం తిరుచానూరులోని పద్మావతి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ జ్యోతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనం కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలైన చిత్తూరు, వైఎస్ఆర్ కడప, నెల్లూరు, అనంతపురం, కర్నూలు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి 2022–23, 2023–24 సంవత్సరానికి డీడీయు–జీకేవై శిక్షణ పొంది, వివిధ రంగాలలో ఉపాధి పొందిన పూర్వ విద్యార్థులు 600 మంది పాల్గొంటారని వెల్లడించారు. ఈ పథకంతో లబ్ధి పొందిన వారు తమ జీవితంలో సాధించిన విజయాలను ఈ సమావేశంలో అందరితో పంచుకుంటారని తెలిపారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, అడ్వైజర్ గాది శ్రీధర్ రెడ్డి, సీడాప్ ముఖ్య నిర్వహణాధికారి ఎంకేవీ శ్రీనివాసులు, ఆయా జిల్లాల డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు, సీడాప్ సిబ్బంది, ట్రైనింగ్ పార్టనర్లు పాల్గొంటారని ఆమె తెలియజేశారు.

బాలికలకు చేయూతనివ్వడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న చిన్మయ ఆశ్రమం స్వామి పవిత్రానంద సరస్వతి

తిరుపతి కల్చరల్: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన బాలికలకుయూతనిచ్చి ఆదరించడమే శ్రీమాతా బాలికల ఆవాసం లక్ష్యమని చిన్మయ ఆశ్రమం స్వామి పవిత్రానంద సరస్వతి తెలిపారు. రైల్వే కాలనీలోని సరస్వతి విద్యా మందిర్‌లో శ్రీమాతా బాలికల ఆవాసం కేంద్రం తొలి వార్షికోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆడపిల్లలను ఆదరించి వారి అభ్యున్నతికి తోడ్పతున్న శ్రీమాతా బాలికల ఆవాస కేంద్రం నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు. శ్రీమాతా బాలికల ఆవాసం అధ్యక్షుడు భాస్కర్‌రావు మాట్లాడుతూ కోవిడ్‌లో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. అలాంటి బాలికలకు చేయూతని అందించాలన్న సంకల్పంతో కేశవా సేవా సమితి ఆధ్వర్యంలో ఏడాది క్రితం శ్రీమాతా బాలికల ఆవాసం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఇందులో ఆరుగురు విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ లలిత, ఆర్ఎస్ఎస్ కార్యకర్త మనోహర్, కార్యదర్శి వెంకటాచలం, బీజేపీ నేతలు గుండాల గోపినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, మునికృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు.



మేదరమెట్ల సిద్ధం సభకు తరలివెళ్తున్న చంద్రగిరి నియోజకవర్గ వాహనాలు



కార్యకర్తలు, నాయకులతో కలసి సిద్ధం... అంటూ నినదిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

మేము సైతం.. సిద్ధం

- వందలాది వాహనాల్లో మేదరమెట్లకు తరలిన చెవిరెడ్డి సైన్యం
- జెండా ఊపి ప్రారంభించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- సొంత నిధులతో పార్టీ శ్రేణులకు ఆహార సదుపాయాలు

తిరుపతి రూరల్: జై జగన్...జై చెవిరెడ్డి....జైజై మోహిత్‌రెడ్డి నినాదాలతో పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి ఆదివారం మార్మోగింది. తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల జిల్లా మేదరమెట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నిర్వహించే సిద్ధం బహిరంగ సభలో పాల్గొనేందుకు చంద్రగిరి నియోజకవర్గం నుంచి వందలాది వాహనాల్లో వేలాది మంది వైఎస్ఆర్ సీపీ శ్రేణులు తరలాయి. ప్రతి పంచాయతీ నుంచి బస్సులు, కార్లతోపాటు రైలు ద్వారా కూడా వేలాది మంది సిద్ధం సభకు వెళ్లారు. నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులతో కూడిన వాహనాలను తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి వద్దకు చేరుకున్నాయి. అక్కడ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతి వాహనంలోకి ఎక్కి పార్టీ శ్రేణులతో మాట్లాడారు. సొంత నిధులతో తుమ్మలగుంటలోని తన ఇంటిలో నుంచి తయారు చేయించిన భోజనాలను ప్రత్యేక ప్యాకెట్ల ద్వారా ప్యాక్ చేసి వారికి స్వయంగా అందజేశారు. పేరు పేరునా పలకరించారు. జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు.

యువత కేరింత... జెండాల రెపరెపలు

సిద్ధం సభకు తరలివెళ్లేందుకు చంద్రగిరి నియోజకవర్గంవ్యాప్తంగా 106 బస్సులు, 64 కార్లతో భారీ కాన్వాయ్‌గా వాహనాలు మేదరమెట్లకు తరలివెళ్లాయి. దాదాపు 5,500 మందికి పైగా పార్టీ శ్రేణులు వాహనాల్లో వెళ్లితే... మరో 1,500 మంది రైలు ద్వారా వెళ్లారు. వైఎస్ఆర్ సీపీ భారీ జెండాలను చేతపట్టిన యువత వాటిని రెపరెపలాడిస్తూ సందడి చేశారు. కొందరు బస్సులు, వాహనాలపై ఎక్కి జెండాలను ఊపుతూ కేరింతలు కొట్టారు.

కార్యకర్తలతో కలిసి మేదరమెట్లకు మోహిత్‌రెడ్డి

వందలాది వాహనాలతో వేలాది మంది పార్టీ శ్రేణులను తీసుకుని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదివారం ఉదయం మేదరమెట్లకు బయల్దేరి వెళ్లారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యాలను కల్పించి తిరిగి ప్రతి ఒక్కరూ ఇంటి వెళ్లే వరకు నిరంతరం పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఆ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాహనాల్లో పార్టీ శ్రేణులకు భోజనాలను స్వయంగా అందిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



వాహనం నుంచి దిగుతూ...



బస్సులపై నుంచి జెండాలను ఊపుతూ కేరింతలు కొడుతున్న వైఎస్ఆర్ సీపీ యువత

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా ఉద్యోగులు

తిరుపతి అర్బన్: మహిళలు అన్ని రంగాల్లోను రాణించాలని డీఆర్‌డీఏ పీడీ జ్యోతి వెల్లడించారు. ఆదివారం తిరుపతి ఎయిర్‌బైపాస్ రోడ్డు సమీపంలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతి దుర్గ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి ఇస్తున్న భరోసాతో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నేత నిర్మల, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతి దుర్గ మాట్లాడుతూ స్త్రీ, పురుషులకు తేడాలు లేకుండా తమ బిడ్డలను తల్లులు పెంచాలని సూచించారు. రోజులో ఓ గంటపాటు యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండడంతోపాటు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉద్యోగం చేయడానికి వీలుంటుందని ఆమె వివరించారు. అనంతరం జగదీష్, చందు సైబర్ క్రైమ్ మీద మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగులు సంఘం జిల్లా మహిళా కారదర్శి నాగమణి, డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి, స్కూల్ అధినేత భాస్కర్ రాజు, పురుషోత్తం రెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

మోదీ హయాంలో స్త్రీలకు రక్షణ కరువు



మాట్లాడుతున్న డాక్టర్ పి.సాయిలక్ష్మి

తిరుపతి కల్చరల్: మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్త్రీలకు రక్షణ కరువైందని, దీన్ని అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయని పలువురు వక్తలు తెలిపారు. సీఐటీయూ, ఐద్వా, యూటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, యూటీయూఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మజ హాజరై ప్రసంగించారు. మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఇందులో ప్రధానంగా పని చేసే చోట లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, ఉద్యోగ భద్రత లేక అభద్రతా భావంతో ఉన్నారని తెలిపారు. దిశ చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేసి మహిళల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీ, శ్రామిక మహిళా కన్వీనర్ లక్ష్మీ, టీటీడీ యూనియన్ నాయకురాలు ఆదిలక్ష్మి, నారిభేరి అవార్డు గ్రహీత రాధారాణి, హాకర్స్ యూనియన్ నేత బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఐజేకే జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరు కృష్ణమూర్తి



నెల్లూరు కృష్ణమూర్తికి నియామక పత్రం అందజేస్తున్న ఆనందమురుగన్

తిరుపతి కల్చరల్: ఇండియా జననాయక కట్చి పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరు కృష్ణమూర్తిని నియమించినట్లు ఆ పార్టీ ఆలిండియా ఉపాధ్యక్షుడు టి.ఆనందమురుగన్ తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సేవలను తమిళనాడుకే పరిమితం చేయకుండా ఆయా జిల్లాల కమిటీలను ఎంపిక చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరు కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పూల మునికృష్ణను నియమించినట్లు తెలిపారు. వీరు జిల్లాలో ప్రజల సంక్షేమానికి కృషి చేయడంతోపాటు పార్టీ బలోపేతానికి శ్రమిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శులకు ఆయన నియమాక పత్రాలు అందించి అభినందించారు. ఐజేకే ఆలిండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాథం, ఎం.శక్తి, డాక్టర్ ఆర్.గోపినాథ్, గీత, బండి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

శ్రీశక్తి పీఠంలో టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి



ప్రసాదాలు స్వీకరిస్తున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తిపీఠాన్ని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం పీఠంలో కొలువైన శ్రీవారాహీదేవికి, శ్రీమరకతశక్తి కాళీదేవి, శ్రీప్రత్యంగిరా దేవికి, శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి, దశమహా దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి ముడుపులు చెల్లించుకున్నారు. అనంతరం ఆరోగ్యం కోసం మార్తాండ భైరవ హోమం, శత్రుపీడల నివారణ కోసం శ్రీకాళీ కాల భైరవ హోమం, శ్రీ అధర్వణ ప్రత్యంగిర వారాహీ హోమాలను చేశారు. ఈ క్రమంలోనే శ్రీశక్తి పీఠం వ్యవస్థాపకులు కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ రమ్యానంద భారతీ ఆశీస్సులు పొందారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం ఆకట్టుకుంది. చెన్నైకు చెందిన శ్రీశంకర నాట్య విద్యాలయ బృందం ఆధ్వర్యంలో కళాకారులు నిర్వహించిన భరతనాట్యం ఆకట్టుకుంది. ఇందులో భాగంగా రామానుజ జయ, గోవిందన్ గుడ్ల్, కందసిస్తాక్ కవచం, అవినిదనిలే, అల్లాన పళని మణి దండకం, నటరాజ పత్తు, భో శంక్ష తదితర పాటలకు కళాకారులు నిశాంతిని, కృతిక, సాయి దర్శిని, భువనకృతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నత్యాలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారికి అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలి



ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరీ దేవిని జ్ఞాపికతో సన్మానిస్తున్న వీసీ భారతి, అతిథులు

తిరుపతి సిటీ: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, వారిలోని సృజనాత్మక శక్తిని వెలికితీసి ఇన్నోవేషన్ దిశగా ప్రోత్సహించాలని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరీ దేవి సూచించారు. స్థానిక పద్మావతీ మహిళా వర్సిటీలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ ఇన్ డిజిటల్ వరల్డ్ అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సదస్సుకు ఆమె గౌరవ అతిథిగా విచ్చేసి, మాట్లాడుతూ విద్యార్థులకు గ్లోబల్ ఎక్స్‌పోజర్‌ను అందించే ఎడెక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిజిటల్ మార్కెటింగ్‌తో స్టార్టప్‌లను నడపడంలోనూ వర్సిటీ దృష్టి సారించాలన్నారు. అనంతరం వీసీ డి.భారతి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తోనే అన్ని రంగాలలో విజయం సాధించవచ్చన్నారు. సాంకేతికత, మానవ వనరుల మధ్య సమతుల్యం పాటించాలని తెలిపారు. అనంతరం అతిథులను వీసీ జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సదస్సులో కాన్ఫరెన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కాత్యాయినీ, కాన్సాబ్ సంస్థ సీఈఓ డాక్టర్ నిషు అయేద్దే, ఎంబీఏ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సమాజానికి దిక్సూచి



సీనియర్ సిటిజన్స్‌ను సత్కరిస్తున్న పీటే ఉమెన్స్ సమాజం ప్రతినిధులు చర్చి పాస్టర్లు

తిరుపతి కల్చరల్: వివిధ రంగాలలో సేవలు అందించిన సీనియర్ సిటిజన్స్ సమాజానికి ఆస్తి, దిక్సూచి అని పాస్టర్ జోబ్‌జాన్సన్, విశ్రాంత పాస్టర్ రవి తెలిపారు. వెస్ట్ చర్చిలో ఆరాధన తర్వాత పీటే ఉమెన్స్ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 80 ఏళ్లు దాటిన వివిధ రంగాలకు చెందిన సీనియర్ సిటిజన్స్‌ను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. సత్కారం అందుకున్న వారిలో రిటైర్డ్ రైల్వే నర్సు ఆర్.అన్నపూర్ణమ్మ, రిటైర్డ్ టీచర్ ఆర్.ఇందిరరాణి, రిటైర్డ్ రుయా నర్సింగ్ సూపరింటెండెంట్ ఏఎస్ఎల్ పారిజాతమ్మ, ఎం.రాణమ్మ, రిటైర్డ్ స్టాఫ్ నర్స్ టి.వెంకటరత్నమ్మ, కె.హెల్డా, విశ్రాంత డీఆర్‌డీపీ వి.హెల్డమ్మ ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడు భూపతి, ఉపాధ్యక్షుడు రాజారావు, కార్యదర్శి కేబీఎస్.చంద్రశేఖర్, ఉమెన్స్ సమాజం ప్రతినిధులు, సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

శిల్పారామంలో హస్తకళల దుకాణాలు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో హస్త కళాకారుల కోసం నూతనంగా నిర్మించిన హస్తకళల దుకాణాలను శిల్పారామం రాష్ట్ర సీఈఓ శ్యాంసుందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శిల్పారామంలో ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హస్తకళాకారుల కోసం రూ.35 లక్షలు వ్యయంతో 22 హస్తకళ దుకాణాల సముదాయాన్ని నిర్మించామన్నారు. దుకాణాలను పూర్తి పారదర్శకంగా 17 దుకాణాలను ఎస్సీ , బీసీ హస్త కళాకారులకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ సంస్థ అయిన ఆప్కోకు సైతం దుకాణం కేటాయించామన్నారు. శిల్పారామంలో సుందరీకరణ పనుల్లో భాగంగా, సందర్శకుల సౌకర్యార్థం రూ.18 లక్షలు వెచ్చించి రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన గజిబో, ఉద్యానవన అభివృద్ధిలో భాగంగా రూ.23 లక్షలు వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఖాదర్‌వలీ, పరిపాలన అధికారి రాధాకృష్ణ, బాలిరెడ్డి, వరప్రసాద్ రెడ్డి, రమణ, వెంకటరెడ్డి, నాని, పప్పీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

14న రైతాంగ పోరాటానికి ప్రజా సంఘాల మద్దతు

చంద్రగిరి(తిరుచానూరు): కేంద్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న మోసాన్ని నిరసిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావంగా 14వ తేదీన నిర్వహించే రైతాంగ పోరాటానికి ప్రజా సంఘాలు సంపూర్ణంగా మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటించాయి. అందులో భాగంగా ఆదివారం తిరుచానూరు బైపాస్ యోగిమల్లవరం బ్రిడ్జి వద్ద ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ బండి చలపతి మాట్లాడుతూ... ఈ నెల 14వ తేదీన అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించే ప్రదర్శనలు, సభలు, సమావేశాలకు రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కేవై రాజా, నవీన్, పద్మనాభ రెడ్డి, బాబు, నాగరాజు, సెంథిల్, ప్రమీల పాల్గొన్నారు.

రాయలు కోటలో లైటింగ్‌షోకు సన్నద్ధం



సౌండ్ అండ్ లైట్ షో ట్రయల్ రన్

చంద్రగిరి: రాయలవారి కోటలో సౌండ్ అండ్ లైటింగ్ షోను పునః ప్రారంభించడానికి అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లేజర్ షో నిలిపివేయడంతో తిరిగి ప్రారభించేందుకు తుడా చైర్మన్, చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు, పురావస్తు శాఖ అధికారులతో పలుమార్లు సమావేశమయ్యారు. రాయలవారికోట విశిష్టతను వివరించారు. పర్యాటకులతో పాటు, భావితరాలకు నాటి చరిత్రను తెలియపరిచేందుకు ఈ లేజర్ షో ఏంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం పురావస్తుశాఖ సూపరింటెండెంట్ గోపినాథ్ జన్నా, ఆర్కియాలజీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ దేవేంద్రనాథ్, ఏపీ టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, లక్స్ అండ్ డిజబుల్ సంస్థ ఇంజనీర్ శివపిళ్లై, సీఈవో రవి చంద్రగిరి కోటను సందర్శించారు. రాత్రి లైటింగ్ షోను ప్రదర్శనను సంయుక్తంగా తిలకించారు. 2018లో జూలైలో భారీ వర్షాలు పడటంతో కోటలో రాజు గోపురంపై పిడుగు పడింది. దీంతో లైటింగ్ షో పరికరాలు దెబ్బతిన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లైటింగ్ షో మరమ్మతులకు నోచుకోక మూలన పడింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవతో ఇటీవల ప్రభుత్వం లక్స్ అండ్ డిజబుల్ సంస్థతో కొన్ని ఒప్పందాలు చేసుకుని మళ్లీ పర్యాటకుల కోసం లైటింగ్ షోను ప్రదర్శించడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో ఇటీవల కోటలో లైటింగ్ షో పరికరాలకు మరమ్మతులు చేశారు. దీంతో ఆర్కియాలజీ ఏపీ టూరిజం అధికారులు లైటింగ్ షోను తిలకించి, త్వరలో పునః ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సీఏ ప్రవీణ్ కుమార్, లైటింగ్ షో అసిస్టెంట్ మేనేజర్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

శ్రీశక్తి పీఠంలో టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తిపీఠాన్ని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం పీఠంలో కొలువైన శ్రీవారాహీదేవికి, శ్రీమరకతశక్తి కాళీదేవి, శ్రీప్రత్యంగిరా దేవికి, శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి, దశమహా దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి ముడుపులు చెల్లించుకున్నారు. అనంతరం ఆరోగ్యం కోసం మార్తాండ భైరవ హోమం, శత్రుపీడల నివారణ కోసం శ్రీకాళీ కాల భైరవ హోమం, శ్రీ అధర్వణ ప్రత్యంగిర వారాహీ హోమాలను చేశారు. ఈ క్రమంలోనే శ్రీశక్తిపీఠం వ్యవస్థాపకులు కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ రమ్యానంద భారతీ ఆశీస్సులు పొందారు.

శిల్పారామంలో హస్తకళల దుకాణాలు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో హస్త కళాకారుల కోసం నూతనంగా నిర్మించిన హస్తకళల దుకాణాలను శిల్పారామం రాష్ట్ర సీఈఓ శ్యాం సుందర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం శిల్పారామంలో ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హస్తకళాకారుల కోసం రూ.35 లక్షలు వ్యయంతో 22 హస్తకళ దుకాణాల సముదాయాన్ని నిర్మించామన్నారు. దుకాణాలను పూర్తి పారదర్శకంగా 17 దుకాణాలను ఎస్సీ , బీసీ హస్త కళాకారులకు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ సంస్థ అయిన ఆప్కోకు సైతం దుకాణం కేటాయించామన్నారు. శిల్పారామంలో సుందరీకరణ పనుల్లో భాగంగా, సందర్శకుల సౌకర్యార్థం రూ.18 లక్షలు వెచ్చించి రాజస్థాన్ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన గజిబో, ఉద్యానవన అభివృద్ధిలో భాగంగా రూ.23 లక్షలు వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఖాదర్‌వలీ, పరిపాలన అధికారి రాధాకృష్ణ, బాలిరెడ్డి, వరప్రసాద్ రెడ్డి, రమణ, వెంకటరెడ్డి, నాని, పవ్పీ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన చిన్నారి నృత్య ప్రదర్శన



నృత్య కళాకారిణి దివిషదను సత్కరిస్తున్న ఎంపీపీ యశోద, ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు సమీపంలోని యోగిమల్లవరంలో వెలసిన శ్రీకామాక్షాంబ సమేత శ్రీపరాశరేశ్వర స్వామివారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో చిన్నారి నృత్య ప్రదర్శన కనులవిందుగా సాగింది. ఆదివారం తెల్లవారుజామున స్వామివారిని సుప్రభాత సేవలో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా చేపట్టారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకోవడంతో ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుచానూరుకు చెందిన చిన్నారి దివిషదా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న చిన్నారి, ఆలయ ఆవరణలో నృత్య ప్రదర్శన చేపట్టాలన్న అకుంఠిత దీక్షతో నిర్వహించిన భరత నాట్యం ప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ యశోదలు చిన్నారి నృత్యానికి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం చిన్నారి దివిషదాకు జ్ఞాపికలను అందజేసి, ఘనంగా సత్కరించారు

పూర్వ విద్యార్థుల కలయిక

పాకాల: రామకృష్ణ మందిరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1964వ సంవత్సరం ఎస్ఎస్ఎల్‌సీ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలిశారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశంలో భాగంగా ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుని అలనాటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. ఆత్మీయ సమాచారాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, అబ్దుల్, ఎంఎస్.రెడ్డి, ఆనందరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వెంకట్రామానాయుడు, గులాబ్‌జాన్, శ్రీనివాస్, భాస్కర్, చంద్రశేఖర్‌నాయుడు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బలిజ విద్యార్థులకు ఉపకార వేతనాలు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరులోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఆప్తా (అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్) ఆధ్వర్యంలో జిల్లాలోని పేద బలిజ విద్యార్థులకు ఉపకార వేతనాల కింద చెక్కులను పంపిణీ చేశారు. జిల్లాలోని పేద బలిజ విద్యార్థులకు 35 మందికి స్కాలర్‌షిప్ ద్వారా రూ.5.60 లక్షల విలువ గల చెక్కులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళా యూనివర్సిటీ వీసీ భారతి, శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ, ఎస్వీ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాజీ డీన్ హరిబాబు పాల్గొన్నారు.



దుర్గసముద్రం నుంచి అడపారెడ్డిపల్లికి నూతనంగా నిర్మించిన తారురోడ్డు



దుర్గసముద్రం పంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం



రైతుకు చేరువగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం

చంద్రగిరి చరిత్రపై చెవిరెడ్డి ముద్ర

- రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు
- నేటి నుంచి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సంబరాలు
- నియోజకవర్గంలో పల్లెపల్లెలో చారిత్రక అభివృద్ధి
- ఎక్కడికక్కడ మారుతున్న గ్రామాల రూపు రేఖలు
- అభివృద్ధిలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి కీలక పాత్ర
- పల్లెల్లో పార్టీలకు అతీతంగా ప్రజల నుంచి ప్రశంసలు

'ఊరి వీధుల్లో కనిపించే చెత్త.. బ్యాటరీ ఆటోలతో డంపింగ్ యార్డుల్లోకి చేరడంతో వీధులన్నీ శుభ్రమయ్యాయి. పల్లెలకు వెళ్లే రహదారులు అద్దంలా మెరుస్తున్నాయి. ప్రతి వీధిలో సిమెంటు రోడ్లు చూడ ముచ్చటగా కనిపిస్తున్నాయి. శ్మశాన వాటికల ఆధునికీకరణతో అంతిమ సంస్కారాల అవస్థలు తప్పాయి. గ్రామ నడిబొడ్డున రచ్చబండలు, పొలిమేరల్లో జగనన్న సమావేశ మందిరాలు నిర్మాణంతో జనం మధ్య అంతరాలు తగ్గి, ఐక్యత పెరిగింది. జగనన్న సమావేశ భవనాలతో చిన్నపాటి శుభకార్యాలకు అయ్యే ఖర్చు మిగులుతోంది. పల్లెల్లో ప్రమాదకరంగా వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడంతో కరెంటు కష్టాలు సమసిపోయాయి. పంచాయతీల పరిధిలో ఉద్యానవనాలు ఏర్పాటుతో హరితవనాలు రూపుదిద్దుకున్నాయి. ఎంతో కాలంగా అంధకారంలో మగ్గుతున్న మండల కేంద్రాల్లో హైమాస్ట్ లైట్ల వెలుగులు విరజిమ్ముతున్నాయి. చంద్రగిరి నియోజకవర్గ అభివద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన కృషి ఫలితంగా రూ.978 కోట్లతో ప్రగతి పనులు పరుగులు పెట్టాయి. ఈ క్రమంలో పలు చోట్ల దీర్ఘకాలిక దారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని అభివృద్ధి నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసి చూపించారు. తండ్రికి తగ్గ తనయునిగా రాజకీయాల్లోకి వచ్చిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్రపోషించారు. ప్రభుత్వ నిధులతో గ్రామాల రూపురేఖలను మార్చడంతో పల్లె ప్రజలు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.'

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రూ.978 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. 75 ఏళ్లుగా చంద్రగిరి నియోజకవర్గంలో జరగని అభివృద్ధి పనులను ఎక్కడికక్కడ పూర్తి చేయడంతో గ్రామాల రూపు రేఖలు మారుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తీసుకువచ్చిన నిధులతోపాటు తుడా నిధులను పెద్ద ఎత్తున అభివృద్ధికి ఖర్చు చేయడంతో పల్లెలు అన్నీ సర్వాంగ సుందరంగా తయారవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కళ్ల ముందే చేసిన అభివృద్ధి కనిపిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజలు నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

అడగకుండానే అన్నీ చేస్తున్నారు

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మాత్రమే కాదు.. తమ గ్రామానికి ఏది అవసరమో ముందుగానే తెలుసుకుని అడగకుండానే అన్నీ చేస్తున్న చెవిరెడ్డి వంటి నాయకుడు తమకు ఎమ్మెల్యేగా రావడం అదృష్టంగా భావిస్తున్నామని చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలతో మమేకమై గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి పల్లె జనం కర్పూర హారతి పడుతున్నారు. పల్లెల్లో పర్యటిస్తూ ప్రగతి పనులపై సమీక్షలు నిర్వహిస్తూ పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్న



చెర్లోపల్లిలో నిర్మించిన జగనన్న సమావేశ మందిరం

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెగువపై జనం అభినందనలు కురిపిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా మారిందన్న మాటలు అక్కడి జనం నుంచే వినిపిస్తుండడం విశేషం.

నేటి నుంచి ప్రారంభోత్సవ సంబరాలు

చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గత నాలుగున్నరేళ్లుగా చేసిన అభివృద్ధి పనులను సోమవారం నుంచి మూడు రోజులపాటు ప్రారంభోత్సవ సంబరాలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు సంయుక్తంగా హాజరై చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే గ్రామాలవారీగా ముమ్మర ఏర్పాట్లు చేశారు. వార్డు సభ్యుల నుంచి ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరూ ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు.

ఇవీ అభివృద్ధి పనుల వివరాలు...

- రూ.153 కోట్ల అంచనాలతో 2418 సిమెంటు రోడ్లు నిర్మాణం
- రూ.166 కోట్ల అంచనాలతో 220 తారు రోడ్లు నిర్మాణం
- రూ.25 కోట్లతో 286 గ్రావెల్, మెటల్ రోడ్లు నిర్మాణం
- రూ.62 కోట్లు ఖర్చు చేసి గ్రామీణ ప్రాంత ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం బోర్లు, పైపులైన్లు, ఏర్పాటు చేశారు
- రూ.33 కోట్లతో 1,00,530 ఇళ్లకు నీటి కుళాయిలు ఇచ్చారు
- రూ.50 కోట్లుతో 492 సిమెంటు మురుగునీటి కాలువల నిర్మాణం, కల్వర్టుల పనులు చేశారు
- రూ.70 కోట్ల నిధులతో 104 గ్రామ సచివాలయాలు, 70 రైతు భరోసా కేంద్రాలు, 95 వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలను నిర్మించారు
- రూ.23 కోట్లతో 61 బల్క్ మిల్క్ సెంటర్లు, 90 డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేశారు
- రూ.21 కోట్లు ఖర్చుతో 18 ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టి, పూర్తి చేశారు
- రూ.16 కోట్లుతో మహిళా స్వయం సహాయక సంఘాలకు అనువుగా 117 మహిళా భవనాల నిర్మాణం
- రూ.160 కోట్లు ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలు 64,835 మందికి వేతనంగా అందజేశారు
- రూ.1.42 కోట్లుతో చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు బజార్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు
- రూ.37 కోట్లుతో 127 జగనన్న సమావేశ మందిరాలు ఏర్పాటు
- రూ.10 కోట్లుతో 128 యోగా, ధ్యాన మందిరాల ఏర్పాటు
- రూ.2 కోట్లుతో గ్రామీణ ప్రాంత పిల్లల ఆటలకు అనువుగా 77 ఆటస్థలాలు ఏర్పాటు
- రూ.4.50 కోట్లుతో 9 వ్యాయామ శాలలు, ఫ్యామిలీ పార్కులను ఏర్పాటు చేశారు
- రూ.13 కోట్లతో 150కి పైగా సురక్షిత మంచినీటి కేంద్రాల ఏర్పాటు
- రూ.16 కోట్లు ఖర్చుతో 132 కర్మ క్రియలు భవనాల నిర్మాణం
- రూ.1.54 కోట్లతో మండల కేంద్రాల్లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల సౌకర్యార్థం రిసెప్షన్ సెంటర్లు నిర్మాణం
- రూ.3.54 కోట్లుతో 250కి పైగా గ్రామ వేదికలు నిర్మించారు
- రూ.2 కోట్లుతో చెత్త సేకరణకు 160 ఈ-ఆటోలు కొనుగోలు చేసి పంచాయతీలకు ఇచ్చారు
- రూ.3 కోట్లుతో పాకాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సముదాయం పనులు
- రూ.44 లక్షలతో 4 అంగన్‌వాడీ కేంద్ర భవనాల నిర్మాణం
- రూ.13కోట్లతో 186 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు లైన్లు మార్పు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు చేపట్టారు
- రూ.70 కోట్లతో మనబడి నాడు–నేడు పథకం కింద పాఠశాలల ఆధునికీకరణ పనులు పూర్తి చేశారు
- రూ.22కోట్లుతో నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేలకు పైగా సిమెంటు బెంచీలు ఏర్పాటు చేశారు
- దీంతో పాటు రూ.250 కోట్లుతో జూపార్క్ వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణంతో 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం, 50 చెరువులలో 20 లక్షల చేప పిల్లలను పెంచడంతో ఎంతో మందికి ఉపాధి కలుగుతోంది.



మేదరమెట్ల సిద్ధం సభకు తరలివెళ్తున్న చంద్రగిరి నియోజకవర్గ వాహనాలు



కార్యకర్తలు, నాయకులతో కలసి సిద్ధం... అంటూ నినదిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

మేము సైతం.. సిద్ధం

- వందలాది వాహనాల్లో మేదరమెట్లకు తరలిన చెవిరెడ్డి సైన్యం
- జెండా ఊపి ప్రారంభించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- సొంత నిధులతో పార్టీ శ్రేణులకు ఆహార సదుపాయాలు

తిరుపతి రూరల్: జై జగన్...జై చెవిరెడ్డి....జైజై మోహిత్‌రెడ్డి నినాదాలతో పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి ఆదివారం మార్మోగింది. తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల జిల్లా మేదరమెట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నిర్వహించే సిద్ధం బహిరంగ సభలో పాల్గొనేందుకు చంద్రగిరి నియోజకవర్గం నుంచి వందలాది వాహనాల్లో వేలాది మంది వైఎస్ఆర్ సీపీ శ్రేణులు తరలాయి. ప్రతి పంచాయతీ నుంచి బస్సులు, కార్లతోపాటు రైలు ద్వారా కూడా వేలాది మంది సిద్ధం సభకు వెళ్లారు. నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులతో కూడిన వాహనాలను తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి వద్దకు చేరుకున్నాయి. అక్కడ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతి వాహనంలోకి ఎక్కి పార్టీ శ్రేణులతో మాట్లాడారు. సొంత నిధులతో తుమ్మలగుంటలోని తన ఇంటిలో నుంచి తయారు చేయించిన భోజనాలను ప్రత్యేక ప్యాకెట్ల ద్వారా ప్యాక్ చేసి వారికి స్వయంగా అందజేశారు. పేరు పేరునా పలకరించారు. జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు.

యువత కేరింత... జెండాల రెపరెపలు

సిద్ధం సభకు తరలివెళ్లేందుకు చంద్రగిరి నియోజకవర్గంవ్యాప్తంగా 106 బస్సులు, 64 కార్లతో భారీ కాన్వాయ్‌గా వాహనాలు మేదరమెట్లకు తరలివెళ్లాయి. దాదాపు 5,500 మందికి పైగా పార్టీ శ్రేణులు వాహనాల్లో వెళ్లితే... మరో 1,500 మంది రైలు ద్వారా వెళ్లారు. వైఎస్ఆర్ సీపీ భారీ జెండాలను చేతపట్టిన యువత వాటిని రెపరెపలాడిస్తూ సందడి చేశారు. కొందరు బస్సులు, వాహనాలపై ఎక్కి జెండాలను ఊపుతూ కేరింతలు కొట్టారు.

కార్యకర్తలతో కలిసి మేదరమెట్లకు మోహిత్‌రెడ్డి

వందలాది వాహనాలతో వేలాది మంది పార్టీ శ్రేణులను తీసుకుని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదివారం ఉదయం మేదరమెట్లకు బయల్దేరి వెళ్లారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యాలను కల్పించి తిరిగి ప్రతి ఒక్కరూ ఇంటి వెళ్లే వరకు నిరంతరం పర్యవేక్షించారు. ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.



వాహనాల్లో పార్టీ శ్రేణులకు భోజనాలను స్వయంగా అందిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



వాహనం నుంచి దిగుతూ...



బస్సులపై నుంచి జెండాలను ఊపుతూ కేరింతలు కొడుతున్న వైఎస్ఆర్ సీపీ యువత

రాయలు కోటలో లైటింగ్‌షోకు సన్నద్ధం

చంద్రగిరి: రాయలవారి కోటలో సౌండ్ అండ్ లైటింగ్ షోను పునః ప్రారంభించడానికి అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లేజర్ షో నిలిపివేయడంతో తిరిగి ప్రారభించేందుకు తుడా చైర్మన్, చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రాష్ట్ర టూరిజం శాఖ అధికారులు, పురావస్తు శాఖ అధికారులతో పలుమార్లు సమావేశమయ్యారు. రాయలవారికోట విశిష్టతను వివరించారు. పర్యాటకులతో పాటు, భావితరాలకు నాటి చరిత్రను తెలియపరిచేందుకు ఈ లేజర్ షో ఏంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం పురావస్తుశాఖ సూపరింటెండెంట్ గోపినాథ్ జన్నా, ఆర్కియాలజీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ దేవేంద్రనాథ్, ఏపీ టూరిజం



సౌండ్ అండ్ లైట్ షో ట్రయల్ రన్

రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్, లక్స్ అండ్ డిజబుల్ సంస్థ ఇంజినీర్ శివపిళ్లై, సీఈవో రవి చంద్రగిరి కోటను సందర్శించారు. రాత్రి లైటింగ్ షోను ప్రదర్శనను సంయుక్తంగా తిలకించారు. 2018లో జూలైలో భారీ వర్షాలు పడటంతో కోటలో రాజు గోపురంపై పిడుగు పడింది. దీంతో లైటింగ్ షో పరికరాలు దెబ్బతిన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లైటింగ్ షో మరమ్మతులకు నోచుకోక మూలన పడింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవతో ఇటీవల ప్రభుత్వం లక్స్ అండ్ డిజబుల్ సంస్థతో కొన్ని ఒప్పందాలు చేసుకుని మళ్లీ పర్యాటకుల కోసం లైటింగ్ షోను ప్రదర్శించడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో ఇటీవల కోటలో లైటింగ్ షో పరికరాలకు మరమ్మతులు చేశారు. దీంతో ఆర్కియాలజీ ఏపీ టూరిజం అధికారులు లైటింగ్ షోను తిలకించి, త్వరలో పునః ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సీఏ ప్రవీణ్ కుమార్, లైటింగ్ షో అసిస్టెంట్ మేనేజర్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.